మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన కల్యాణ్

కట్టంగూర్, డిసెంబర్3 : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు చౌగోని సాయికల్యాణ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశాడు. ఎర్రవల్లిలోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కేసీఆర్ సూచించినట్లు కల్యాణ్ విలేకరులకు తెలిపారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

దివ్యాంగుల ర్యాలీని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నీలగిరి, డిసెంబర్ 3: దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ, వయో వృద్ధుల, వికలాంగుల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్‌లో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి కేవీ కృష్ణవేణి మాట్లాడుతూ దివ్యాంగులకు వందశాతం సబ్సిడీతో రూ.1.50 లక్షలు అందించేందుకు 43 యూనిట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు పరికరాలు అందించనున్నట్లు తెలిపారు. అంతకుముందు క్లాక్‌టవర్ సెంటర్‌లో దివ్యాంగుల ర్యాలీని అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్‌డీఓ అమరేందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఇటీవల నిర్వహించిన దివ్యాంగుల క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శేఖర్‌రెడ్డి, జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ కళ్యాణచక్రవర్తి, సీడీపీఓలు లావణ్య, అస్రా అంజుం, ఉదయశ్రీ, హరిత, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి విమల, సిబ్బంది, దివ్యాంగుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ఉద్యోగాలకు దరఖాస్తులు

శాలిగౌరారం, డిసెంబర్ 3 : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఖాళీగా ఉన్న గెస్ట్ టీచర్ పోస్టుకోసం మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేకాధికారి ఉమాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హిందీ సీఆర్టీ పోస్టు కోసం అర్హులైన వారు రెండు రోజుల్లో కేజీబీవీలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

- పెద్దవూర : మండల కేంద్రంలోని కేజీబీవీలో పీజీ సీఆర్‌టీ నర్సింగ్ ఉద్యోగానికి మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేకాధికారి బి.జ్యోత్స్న కోరారు. ఎంఎస్సీ లేదా బీఎస్సీ నర్సింగ్ చేసిన వారు అర్హులని పేర్కొన్నారు.
- మునుగోడు : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పీజీ సీఆర్‌టీ(పౌరశాస్త్రం), పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఓ తెలిపారు.
- మిర్యాలగూడ రూరల్ :మండలంలోని అవంతీపురం కేజీబీవీలో పీఈటీ, నర్స్‌పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేకాధికారి జి.పార్వతి కోరారు. పీఈటీ కోసం బీపీడీ శిక్షణ, నర్స్ కోసం బీఎస్సీ నర్సింగ్ చేసిన వారు అర్హులని తెలిపారు.
- చందంపేట : నేరేడుగొమ్ము కేజీబీవీలో ఫిజిక్స్, ఇంగ్లీష్, పీఈటీ పోస్టుల భర్తీకి ఈ నెల 5లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఓ శ్వేత ఒక ప్రకటనలో కోరారు.
- నిడమనూరు : స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఇంగ్లిష్ సీఆర్‌టీ పోస్టుకు అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ నెల 5లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేకాధికారి పద్మారాణి ఒక ప్రకటనలో కోరారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా! నా క్లయింట్ అయిన శ్రీమతి ఆలంపల్లి చంద్రకళ, భర్త శంకరయ్య, నివాసము: ప్లాట్ నెం.28-41, ప్లాట్ నెం.308, అక్షయుటవర్స్, మదినగూడ, అవంతి ఎన్‌క్లెవ్, మైఏహూర్, మియాపూర్, హైద్రాబాద్ గల వారికి నల్లగొండ జిల్లా, నల్లగొండ పట్టణం, రవీంద్రనగర్‌లో గల ఇంటి నెం.6-6-54 (పాతది 6-4-100/డి2) గల ఇంటి ఒరిజినల్ దస్తావేజు నెం.1870/1984, నేను తేది:25-11-2024 నాడు రవీందర్‌నగర్ నుండి రామగిరికి ఆటోలో వస్తున్న క్రమంలో ఒరిజినల్ దస్తావేజులు 1870/1984 పోయినవి. ఇట్టి విషయమై నా క్లయింటు నల్లగొండ టు టౌన్ పోలీస్ స్టేషన్ నందు కంప్లైంట్ ఇచ్చినారు. ఎవరికైన పై ఒరిజినల్ విక్రయ దస్తావేజు దొరికినచో నా క్లయింటుకు తిరిగి ఇవ్వగలరు. ఈ క్రింద తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు.

సం/- **వనమా శ్యాంప్రసాద్,** న్యాయవాది
ఇంటి నెం.6-2-1595/22, ప్లాట్ నెం.305, 3 ఫ్లోర్, గీతాంజలి అపార్ట్‌మెంట్స్, వి.టి.రోడ్డు, రామగిరి, నల్లగొండ, సెల్:9247253466

PUBLIC NOTICE

The General Public are hereby informing that my client Mr. Shaik Arshad Mohammed S/o. Abdul Rahaman, entered into Agreement of Sale dated: 25.08.2024 with Mr. Peddigari Vignesh Kumar, S/o. Mr. P. Yadaiah, to purchase all that the Agricultural Land admeasuring Ac.1-20 gts, in Sy. Nos. 586/A, 599/A, 592/A and 593/A, situated at Gunrampalle Village, Chityal Mandal, Nalgonda District., and paid substantial amounts, as such, the general public are hereby in form that, if any person or persons having any sort of interest over the above said Property they shall contact the undersigned within (15) days from the date of this Publication with relevant documents. Otherwise, after completion of the (15) days, my client shall proceed with the Registration for the above said property and thereafter no claims will be entertained.

Sd/- **M/S. R. RAGHU RAJ**
Advocate
H.No. 6-11-1, NWS Colony, Shivarampally, Near Pillar No. 274, Rajendranagar Mandal, R.R.District.
Ph: 9700128444

రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలి : ఏడీఏ

మునుగోడు, డిసెంబర్ 3 : యాసంగి సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఏడీఏ వేణుగోపాల్ ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తన, ఎరువుల డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మునుగోడు, చండూరు ఏఓలు పద్మజ, చంద్రిక పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I RAVULAKOLLU RUSHIKESH, S/o. Dayakar, R/o.H.No. 2-140/A, Kudakuda Village, Chivvemla Mandal, Suryapet District,Telangana State as per my adhar card my name is **RAVULAKOLLU RUSHIKESHAVA**

CHANGE OF NAME
I RAVULAKOLLU KARTHIKEYANI, S/o. NARSIMHA, R/o. H.No. 2-140/A, Kudakuda Village, Chivvemla Mandal, Suryapet District,Telangana State as per my adhar card my name is **RAVULAKOLLU AMUKTHYA MALYADA**

CHANGE OF NAME
I **YENAGANDHULA RAJU,** (old name) residing at H NO 9-19, pochamma wada, Alair, Yadadri Bhuvanagiri, Telangana. 508101 here by I declear that I have changed my name, date of birth as YALAGANDHULA RAJU (new name) And DOB 04/11/1975 as per Aadhar Card.

NAME CHANGE
SHAIK JANI, S/o. BABU, R/o. H.No.2-26, Seetharamapuram (Village), Chilkur Mandal, Suryapet District, Telangana State, as per pass port my mother name is **JANI BEE SHAIK** to be corrected as name **SHAIK JOHNBHE.**
NLG-

NAME CHANGE
SHAIK JANI, S/o. BABU, R/o. H.No.2-26, Seetharamapuram (Village), Chilkur Mandal, Suryapet District, Telangana State, as per pass port my wife name is **HAZEERA** to be corrected as name: **SHEIK HAZEERA.**
NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: దర్గపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మాల్ : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తొలుకట్ల : 9182777638

పాఠశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

శాలిగౌరారం : కేజీబీలో విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

శాలిగౌరారం, డిసెంబర్ 3 : పాఠశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ ఆశ్రమ పాఠశాలను మంగళవారం ఆమె పరిశీలించారు. పరిసరాలను, రిజిస్టర్లనను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వసతులపై ఎస్ఓను అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద పాఠశాల అభివృద్ధికి రూ.16.80లక్షలు మంజూరు కాగా కేవలం రూ.2.50లక్షలు మాత్రమే విడుదల అయినట్లు ఎస్ఓ ఉమాదేవి కలెక్టర్‌కు వివరించారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు తక్షణమే రూ.6లక్షలు మంజూరు చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఎంఈఓ సైదులు ఉన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సరెండర్

శాలిగౌరారం మండలంలోని వల్లాల గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు గానూ సరెండర్ చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం ఆమె పాఠశాలను సందర్శించారు.

పత్తి కొనుగోళ్లు వేగవంతం చేయాలి

నకిరేకల్ : సీసీఐ కేంద్రాల్లో పత్తి కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలోని కడపర్తి రోడ్డులో ఉన్న సీసీఐ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మూడు రోజులుగా పత్తి కొనడం లేదని రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాయిశ్చర్ వచ్చిన వెంటనే పత్తిని కొనుగోలు చేయాలని, రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి శ్రీనాథరాజు, కేంద్రం నిర్వాహకులు కోటగిరి రమేశ్, గజ్జల రామకృష్ణ ఉన్నారు.

'ప్రజాపాలన కార్యక్రమాలను విజయవంతం చేయాలి'

నల్లగొండ : ఈ నెల 9 వరకు నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మంగళవారం ఎన్జీ కళాశాల నుంచి క్లాక్‌టవర్ వరకు నిర్వహించిన టూకే రన్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు

- ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్

మాల్ : గొడకొండ్లలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

మాల్, డిసెంబర్ 3: నియోజకంలోని అన్ని గ్రామాలు, తండాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. మంగళవారం చింతపల్లి మండలంలోని గొడకొండ్లలో, కుర్మపల్లిలో సీసీరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం గొడకొండ్లలోని వీటీనగర్ హైస్కూల్‌ను ఆయన సందర్శించారు. జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థి అజయ్ కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలూ సంజీవ రెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరి భవాణీ పవన్ కుమార్, డీఈ జీవన్ సింగ్, ఎంపీడీఓ సుజాత, నాయకులు పాల్గొన్నారు.

- చందంపేట(దేవరకొండ) : దేవరకొండ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం పట్టణానికి చెందిన పాలిశెట్టి భిక్షపతి సంస్మరణ సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ జమునామాధవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నర్సింహ, కమిషనర్ సుదర్శన్, మాజీ ఎంపీపీలు జానియాదవ్, బిక్కు నాయక్, పాపానాయక్, మాజీ జడ్పీటీసీ అరుణాసురేశ్‌గౌడ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

హాలియాలో మహిళా సంఘ సభ్యులకు చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

హాలియా, డిసెంబర్ 3 : మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. అనుముల మండలంలోని వివిధ సమభావన సంఘాల సభ్యులకు మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో రూ. 30 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం నాగార్జున సాగర్ నియోజకవర్గంలో వివిధ మండలాల్లో ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, హాస్టల్ విద్యార్థు 7500 మందికి ఎమ్మెల్యే రూ. 50 లక్షల విలువైన దుప్పట్లను ఎమ్మెల్యే అందించారు. ప్రజాపాలన వారోత్సవాల్లో భాగంగా మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు పీపీ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమానరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాంసాని చంద్రశేఖర్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, ఎంఈఓ కృష్ణమూర్తి, జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : మహిళా సంఘం సభ్యులకు చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, డిసెంబర్ 3 : ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా పట్టణంలో పారిశుధ్య కార్మికులు, మహిళా సంఘాల సభ్యులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం శకుంతల ఫంక్షన్‌హాల్లో మహిళా సంఘాలకు రుణాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 585 సంఘాలకు సబ్సిడీ రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజితాశ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, కమిషనర్ డి. బాలయ్య, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, నాయకులు పాల్గొన్నారు.

డైనేజీ పనులకు శంకుస్థాపన

చిట్యాల : మండలంలోని నేరడ గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న డైనేజీ పనులకు, రూ.4లక్షలతో నిర్మించనున్న మట్టిరోడ్డు పనులకు ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్పీ జయలక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, సింగిల్‌విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, అయిలేశ్, గాలిబ్ పాల్గొన్నారు.

పనుల కొలతలను పారదర్శకంగా నమోదు చేయాలి

- ఏపీడీ ప్రవీణ్‌కుమార్

సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు

నిడమనూరు, డిసెంబర్ 3 : ఉపాధి పనుల కొలతలను సిబ్బంది పారదర్శకంగా నమోదు చేయాలని డీఆర్‌డీఏ అదనపు పీడీ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలో రూ.4.80 కోట్లతో చేపట్టిన ఉపాధిహామీ పనులపై మంగళవారం స్థానిక మండల పరిషత్ ఆవరణలో ఎంపీడీఓ వెంకటేశం అధ్యక్షతన నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూలీలకు పనులు కల్పించాలని, సకాలంలో వేతనాలను చెల్లించాలని ఆదేశించారు. మండలంలో చేపట్టిన 584 పనులకు సంబంధించి కొలతలు, చెల్లింపుల్లో తేడాలను గుర్తించిన అధికారులు పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లకు రూ.22 వేల జరిమానా విధించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, ఏపీడీలు యామిని, బాలకృష్ణ, ఏవీఓ గౌతమి, అంబుడ్స్‌మన్ గౌరీ, డీవీఓ వేణుగోపాల్ రావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ట్రాక్టర్ చోరీ

వేములపల్లి, డిసెంబర్ 3: వేములపల్లి గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను సిబ్బంది కార్యాలయం ముందు ఉంచి ఇంటికి వెళ్లారు. మంగళవారం ఉదయం ట్రాక్టర్ కోసం సిబ్బంది వెళ్లగా కనిపించలేదు. వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రవీందర్‌నాయక్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ కవిత

ఎమ్మెల్సీ కవితను కలిసిన రవీందర్‌నాయక్

చందంపేట, డిసెంబర్ 3 : ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ చందంపేట మండల నాయకుడు కేతావత్ రవీందర్‌నాయక్ మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కాకతీయ యూనివర్సిటీ నుంచి పొలిటికల్ సైన్స్‌లో పీహెచ్‌డీ పట్టా అందుకున్న కేతావత్ రవీందర్‌నాయక్‌ను ఎమ్మెల్యే కవిత శాలువాతో సన్మానించారు.

5 నుంచి డీఈఈసెట్ సర్టిఫికెట్ల పరిశీలన

రామగిరి, డిసెంబర్ 3: డీఈఈసెట్ - 2024లో ర్యాంకులు సాధించి తొలి విడుత కౌన్సెలింగ్‌కు హాజరు కానివారు ఈ నెల 5 నుంచి నల్లగొండలోని డైట్ కళాశాలలో నిర్వహించే 2వ విడుత కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని డైట్ ప్రిన్సిపాల్ కె.నర్సింహ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్టిఫికెట్ పరిశీలన చేసుకున్న విద్యార్థులు ఈ నెల 7 నుంచి 9 వరకు కళాశాలల ఎంపిక కోసం వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవాలని సూచించారు. ఈ నెల 18న వారికి సీట్ల కేటాయింపు చేపట్టనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు నల్లగొండ డైట్‌లో సంప్రదించాలని కోరారు.

భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంఈఓ

కట్టంగూర్, డిసెంబర్ 3 : విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భవిత కేంద్రాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ అంబటి అంజయ్య అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. భవిత కేంద్రాల్లో విద్యతో పాటు ఫిజియోథెరఫీపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఇందిర, ఫిజియోథెరఫిస్టు జి.భవాని, ఇఆర్టీ వెంకన్న పాల్గొన్నారు

హెలీప్యాడ్ పనుల పరిశీలన

నార్కట్‌పల్లి, డిసెంబర్ 3 : బ్రాహ్మణ వెల్లెంలలోని ఉదయ సముద్రం ప్రాజెక్టును ప్రారంభించేందుకు త్వరలో సీఎం రేవంత్ రెడ్డి రానున్న దృష్ట్యా పనులు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఎల్. శ్రీనివాస్ ఆదేశించారు. మంగళవారం బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టును, హెలీప్యాడ్ పనులను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. పంప్ హౌస్, పైలాన్ ప్రాజెక్టు వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయన వెంట ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, తాసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ తరుణ్ ఉన్నారు.

ఆలయ భూములు ఆక్రమిస్తే చర్యలు : తాసీల్దార్

చిట్యాల, డిసెంబర్ 3 : ఆలయాల భూములను ఆక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తాసీల్దార్ కృష్ణానాయక్ హెచ్చరించారు. మండలంలోని పెద్ద కాపర్తి గ్రామంలోని తిరుమలనాథ స్వామి ఆలయ భూములను రక్షించాలని కోరుతూ గ్రామానికి చెందిన కొంత మంది కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం తాసీల్దార్‌తో పాటు దేవాదాయశాఖ సహాయ కమిషనర్ అన్నెపర్తి సులోచన, డివిజన్ అధికారి సుమతి, ఈఓ అంబటి నాగిరెడ్డి పెద్దకాపర్తిలోని ఆలయ భూములను పరిశీలించారు. అక్కడ అక్రమంగా జరుగుతున్న నిర్మాణాలను నిలిపివేయించారు. వారి వెంట గ్రామ మాజీ ఉప సర్పంచ్ పొట్లపల్లి చిన్నస్వామి, ఎంఆర్‌పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేశ్, నాయకులు ఉన్నారు.

శ్రీకాంతాచారి ఆశయ సాధనకు కృషి చేయాలి

- జిల్లా వ్యాప్తంగా శ్రీకాంతాచారి వర్ధంతి

దేవరకొండలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

రామగిరి, డిసెంబర్ 3: మదిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు కోరారు. శ్రీకాంతాచారి 15వ వర్ధంతిని మంగళవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండలోని గడియారం సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, వివిధ శాఖల అధికారులు, వివిధ సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మంటిపల్లి యాదయ్య, బంజార సేవా సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రమావత్ లాలూనాయక్, ముడావత్ సురేశ్ నాయక్, శాతవాహన డివిజన్ అధ్యక్షుడు తొటపల్లి కిరణ్, రాములునాయక్, మంగ్యానాయక్, బొడ్డుపల్లి బాలకృష్ణ, మేడిపల్లి జంగయ్య పాల్గొన్నారు.

చందంపేట(దేవరకొండ) : దేవరకొండ పట్టణంలో శ్రీకాంతచారి చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం నాయకులు చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చొల్లేటి భాస్కరాచారి, కృష్ణాచారి, లావుడ్య బాషానాయక్, సురేశ్ రెడ్డి, కోటేశ్వర్‌రావు, రాములు, వెంకటయ్య, మధు, గోవిందు ఉన్నారు.

మిర్యాలగూడ : పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద శ్రీకాంతాచారి చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుండెబోయిన నాగేశ్వర్‌యాదవ్, దొనేటి శేఖర్, లక్ష్మణ్, ఎల్లయ్య, రాంబాబు, బన్ని, రాజశేఖర్, రాము, కిరణ్, అశోక్, నాగరాజు, వంశీ, రంగా, కృష్ణబాబు పాల్గొన్నారు.

లింగయ్య కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

లింగయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, డిసెంబర్ 3 : మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన బొంగరాల లింగయ్య మంగళవారం తెల్లవారుజామ